క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన ఎండీ పర్వీన్ అనారోగ్యం బాధపడుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. గురువారం తాడూరు మండలం గుట్టలపల్లిలో ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి పాదయాత్ర చేస్తుండగా బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి బంగారయ్య, సుధాకర్ పాల్గొన్నారు.
కోడేరు: మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన శంకర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.లక్ష మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేశారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, బోరెల్లి మహేష్ పాల్గొన్నారు.

గొర్రె కాపరుల సహకార సంఘం ఎన్నిక

వెల్దండ: మండలంలోని కుప్పగండ్లలో గురువారం గొర్రె కాపరుల సహకార సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెరుగు శ్రీనుయాదవ్, ఉపాధ్యక్షుడు యాదయ్య, కార్యదర్శి మల్లేష్, ప్రధాన కార్యదర్శి జంగయ్య, సభ్యులు రమేష్, శ్రీధర్, రమేష్‌యాదవ్, మురళి, నారయ్య ఎన్నికయ్యారు.

గదుల నిర్మాణ పనులకు భూమిపూజ

పెద్దకొత్తపల్లి: మండలంలోని ముష్టిపల్లి ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌రావు గురువారం భూమి చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బంగారమ్మ, ఎంపీటీసీ ఖాజా, కురుమయ్య పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

కల్వకుర్తిరూరల్: మండలంలోని లయన్స్ డయాగ్నోస్టిక్ సెంటర్ సమీపంలో ఉచిత గుండె పరీక్ష వైద్య శిబిరం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తునట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి 1 గంటల వరకు శిబిరం ఏర్పాటు చేస్తునట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలోని లయన్స్ భవనంలో మెగా రక్తదాన శిబిరం ఉంటుందని వివరించారు.

ఆర్థికసాయం అందజేత



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన శ్రీనివాసులు అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మాజీ చైర్మన్ శ్రీశైలం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ముదిరాజు సంఘం నాయకులు రూ.27వేల అందజేసి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

చెంచులకు వాటర్ వీల్స్ పంపిణీ



మన్ననూర్: అటవీ లోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు రోటరీ క్లబ్ గ్లోబల్ ఛాంపియన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కల్యాణ పరిషత్ సహకారంతో గురువారం వాటర్ వీల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. అప్పాపూర్, రాంపూర్, ఆగర్లపెంట, సంగిడి గుండాలుకు చెందిన 80 కుటుంబాల వారికి అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చెంచులకు అండగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ సేవభావం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అప్పాపూర్ సర్పంచ్ బాలగురువయ్య, శ్రీవేధ, లింగయ్య, శకుంతల పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

అచ్చంపేట రూరల్: మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన ప్రసాద్, అంబిక దంపతుల ఐదేళ్ల కుమార్తె ఎనెక్ష హైదారాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. కొంత కాలంగా చిన్నారి మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతోంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల, బీఎస్పీ నాయకుడు నాగార్జున, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోపతయ్య, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



జిల్లా కేంద్రంలో శోభాయాత్రలో పాల్గొన్న మర్రి జమున



జిల్లా కేంద్రంలో..



కొల్లాపూర్‌లో..



అమ్రాబాద్‌లో..



లింగాల రామాలయంలో..

ముకుందా.. ముకుందా

కందనూలు: జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలను గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని గుడిపల్లిలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాలు ఊరేగించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన శ్రీకృష్ణా శోభాయాత్రలో ఎమ్మెల్యే సతీమణి మర్రి జమున, మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన హాజరయ్యారు.
కొల్లాపూర్: పట్టణంలోని శ్రీకృష్ణ నగర్‌కాలనీలో రాధామురళీ గోపాలకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పాతబస్టాండ్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే పోటీలను ఏర్పాటు చేశారు. చిన్నారుల ఉట్టి కొట్టే కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఊరేగించారు.
అచ్చంపేట రూరల్: పట్టణంలోని గోకుల్‌నగర్ శ్రీకృష్ణుడి విగ్రహం వద్ద, భ్రమరాంబ దేవాలయం, వీహెచ్‌పీ, అంగన్‌వాడీ సెంటర్ల వద్ద కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, నాయకులు పాల్గొన్నారు.
కల్వకుర్తిరూరల్: పట్టణంలోని హనుమాన్ దేవాలయం, శ్రీకృష్ణమందిరం, వెంకటేశ్వర దేవాలయం, పంజుగూల, రఘుపతిపేట, మార్చాల, తోటపల్లిలో ఉట్లుకొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది.
పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్, గోపులాపూర్, మంచాలకట్ట, మల్లేశ్వరం, మాధవస్వామినగర్ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించారు.



అచ్చంపేటలో శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో చిన్నారులు

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో కృష్ణుడి డోలారోహణను నిర్వహించారు.
అమ్రాబాద్: మండల కేంద్రంతో పాటు, పదరలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. పదరలో కోదండరామాలయం ఎదుట ఉట్లు కొట్టారు. అనంతరం సీతారామ లక్ష్మణ విగ్రహాలను పల్లకీపై ఊరేగించారు.
బిజినేపల్లి: తిమ్మాజీపేట, బిజినేపల్లి మండలాల్లో చిన్నారుల ఉట్టి కొట్టడాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు.
కోడేరు: మండల కేంద్రంలోని శ్రీకృష్ణ చిత్రపటాన్ని ఊరేగించి అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.



వెల్దండ మండలం పెద్దాపూర్‌లో

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



కల్వకుర్తిలో..



బిజినేపల్లిలో..



చారకొండ మండలం సిర్సనగండ్లలో..

మన్ననూర్: వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో ఉట్లు కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. పురవీధుల్లో చిన్నారులు నృత్యాలు చేశారు.
తెలకపల్లి: మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయం, గౌరారం హనుమాన్ దేవాలయం వద్ద ఉట్లు కొట్టారు.
వెల్దండ: మండలంలోని పెద్దాపూర్, కుప్పగండ్ల తదితర గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.



ఊర్కొండలో..



పెంట్లవెల్లి మండలం మంచాలకట్టలో..

'గువ్వల' అరాచకాలకు అడ్డుకట్ట వేస్తాం



ఉమామహేశ్వరంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అరాచకాలను అడ్డుకట్ట వేస్తామని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. తనపై చేసిన అవినీతిని నిరూపించేందుకు ఎమ్మెల్యేకు విసిరిన సవాల్‌లో భాగంగా గురువారం ఉమామహేశ్వరానికి డీసీసీ అధ్యక్షుడు వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలతో తరలివచ్చారు. మధ్యాహ్నం పాపనాశిని గుండంలో డీసీసీ అధ్యక్షుడు స్నానమాచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు పథకంలో ఒక్కో లబ్ధిదారుడి నుంచి రూ.3లక్షల వరకు ఎమ్మెల్యేకు ముడుపులు ముట్టాయని ఆరోపించారు. మద్దిమడుగు, ఉమామహేశ్వరం చైర్మన్ పదవులను అమ్ముకున్న ఘటన ఎమ్మెల్యే గువ్వలకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతో తనపై చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అనంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీపతిరావు, వెంకట్‌రెడ్డి, పండిత్‌రావు, క్యామ మల్లేష్, గౌరీశంకర్, కాశన్నయాదవ్, శేఖర్, రాజేందర్, లచ్చునాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బల్మూర్: స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన వారిని విస్మరించి వ్యతిరేకులను అందలంలో కూర్చోబెట్టారని డీసీసీ అధ్యక్షుడు డా.వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాజేందర్ ఆరోపించారు. మండలంలోని గోదల్‌లో బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఖాదర్‌నాయక్‌తో పాటు వంద మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సలేశ్వరం, అల్వాల్‌రెడ్డి, ఎల్లాస్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మానవాళి శ్రేయస్సే వీహెచ్‌పీ ధ్యేయం



అచ్చంపేట రూరల్: మానవాళి శ్రేయస్సే వీహెచ్‌పీ ధ్యేయమని వీహెచ్‌పీ ప్రఖండ అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ అన్నారు. గురువారం విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దివసను సందర్భంగా పట్టణంలోని ఓం చౌరస్తాలో ఆయన కాషాయధ్వజాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకరయ్య, నారాయణ, దామోదర్‌శెట్టి, తేజస్విని, కుమారస్వామి, బాలాజీ, శివాచారి, శ్రీనివాసులు, నాగేశ్వర్‌రావు, వెంకటేష్ పాల్గొన్నారు.

సాయినాథుడికి పూజలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో సాయినాథునికి గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. ఉదయం అభిషేకం, హారతి వైభవంగా కొనసాగింది. మధ్యాహ్నం బాబాకు పల్లకీసేవ, భజనలు, భక్తిగీతాలాపనతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

ఆయుర్వేద ఔషధాలు సురక్షితం



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి జాన్సన్

అమ్రాబాద్: ఆయుర్వేద ఔషధాలు సురక్షితమని వైద్యాధికారి జాన్సన్ అన్నారు. గురువారం మన్ననూర్ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సర్పంచ్ లక్ష్మమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యుడు 228 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుర్వేద మందులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదన్నారు. మన్ననూర్ వైద్యశాలలో అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫార్మాసిస్టు గోవింద్, గోవర్ధన్, సులోచన, చంద్రకళ తదితరులు ఉన్నారు.

ముదిరాజ్‌లకు ప్రభుత్వం అన్యాయం

కోడేరు: ముదిరాజ్ కులస్తులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని తొలిదశ ఉద్యమకారుడు కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మత్స్యకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజ్‌లు 65 లక్షల జనాభా ఉంటే బీఆర్‌ఎస్ ప్రకటించిన 115 అసెంబ్లీ అభ్యర్థులలో ఏ ఒక్కటి కూడా ముదిరాజ్ కులస్తులకు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, లింగస్వామి, లక్ష్మయ్య, నాగరాజు, వెంకటస్వామి, పాల్గొన్నారు.

ఘనంగా మేరీ మాటి-మేరా దేశ్



కొల్లాపూర్ రూరల్: మండలంలోని సోమశిలలో గురువారం మేరీ మాటి-మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో నిర్మించబోయే అమరవీరుల స్మృతి వనం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు దేశంలోని ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించే కార్యక్రమంలో భాగంగా సోమశిల పుణ్యక్షేత్రంలో ఇంటింటికి తిరిగి మట్టి సేకరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు, శరత్‌బాబు, తమటం శేఖర్‌గౌడ్, సత్యనారాయణ కేతురి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో వసతులు కల్పిస్తాం



అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్జాతీయ స్థాయిలో వసతులు కలిప్తామని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం క్రీడాకారులు ఎమ్మెల్యేను సన్మానించారు. రమేష్‌గౌడ్, ఇబ్రహీం, మూసా, టోనీ, సుమన్, జాహంగీర్, లోకేష్, భరత్‌రెడ్డి, అజ్మత్, నరేష్ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గోసేవ

కల్వకుర్తిరూరల్: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని గోశాలలో గో సేవ నిర్వహించారు. గోవులకు దాన, గడ్డి అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి అంజనేయులు, కోశాధికారి అశోక్, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కోశాధికారి ధనలక్ష్మి, రమేష్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

28న సామూహిక వివాహాలు

కందనూలు: నాగర్ కర్నూల్ నియోజక వర్గంలోని పేద ముస్లిం యువతులకు 28వ తేదీన మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా సామూహిక వివాహాలు నిర్వహిస్తునట్లు వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీలోపు తమ దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. తెలకపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, బిజినేపల్లి, నాగర్ కర్నూల్ మండలాలకు చెందిన వారు అర్హులని పేర్కొన్నారు.

పల్లెపల్లెకు బీజేపీ ప్రచారం

తెలకపల్లి: మండలంలోని జమీస్తాపూర్, చిన్నముద్దునూరు, రాంరెడ్డిపల్లి, కార్వంగ గ్రామాల్లో గురువారం పల్లెపల్లెకు బీజేపీ, ఇంటింటికి దిలీపాచారి కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిలీపాచారి మాట్లాడారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఉపాధి కూలీలతో పాదయాత్ర చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గ్రూప్ తగాదాలు జోరందుకున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో నరేంద్రాచారి, బాబుసాగర్, సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, పరశురాములు, సాకీర్‌హుస్సేన్, పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

కొల్లాపూర్ రూరల్: ఎస్సీ వర్గీకరణకోసం అఖిలపక్ష నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరుతూ గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నివాసంలో దండోరా నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మద్దిలేటి, రాముడు, పరమేశ్వర్, శ్రీనువాసులు, సహదేవుడు, తదితర నాయకులు పాల్గోన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

తాడూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులు అరికట్టాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికీ జిల్లాలో వివక్షత, అంటరానితనం, దళితులపై దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష నిర్మూలనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. లక్ష్మీపతి, మల్లేష్, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడదాం



నాగర్‌కర్నూల్‌లో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



కల్వకుర్తిలో మాట్లాడుతున్న పర్వతాలు

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కందికొండగీత, కొంపల్లి అశోక్, పాదిల రామయ్య, యాదగిరి, వెంకటయ్యగౌడ్, మహేష్, రాములు, పాల్గొన్నారు.
కల్వకుర్తిరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుదామని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, బాల్‌రెడ్డి, మల్లయ్య, శ్రీనివాసులు, జగన్, అశోక్, శ్రీనివాసులు, తిరుపతయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
పెద్దకొత్తపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసనలో ఆ పార్టీ మండల కార్యదర్శి దశరథం పాల్గొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాములు, లక్ష్మయ్య, ఈశ్వర్, బాలరాజు, బొక్కలయ్య, పవన్‌కళ్యాణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.
పెంట్లవెల్లి: మండల కేంద్రలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీపీఎం నాయకులు నిరసన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హనుమంతు, రామకృష్ణ, రాము, శివ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శివవర్మ, సలీమ్, ముంతాజ్‌అలీ, తారాసింగ్, బత్తిని రాజు, రామకృష్ణ ఉన్నారు.
అచ్చంపేట రూరల్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ్యానాయక్ హాజరయ్యారు. మల్లేష్, నిర్మల, సైదులు, మహేష్, రాజు, పర్వతాలు, వంశీ, రవి, నందగోపాల్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను సాగనంపుదాం

పెద్దకొత్తపల్లి: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనలను సాగనంపుదామని కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా దేవల్‌తిరుమలాపురం నుంచి పెద్దకొత్తపల్లి వరకు ఆయన పాదయాత్ర చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాముయాదవ్, సుధారాణి, ఎంపీటీసీ ఖాజా, కురుమయ్య, బాలపీర్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.
కందనూలు: ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో నియోజకవర్గంలో విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగం శశిధర్ రెడ్డి అన్నారు. జోడోయాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీ పార్కు నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, లక్ష్మయ్య, కోటయ్య, సంతోష్ రావు, మిద్దె రాములు, బాలాగౌడ్ పాల్గొన్నారు.



దేవల్ తిరుమలాపూర్ నుంచి పాదయాత్ర చేస్తున్న జగదీశ్వర్‌రావు

కొల్లాపూర్: పట్టణంలో మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. కొల్లాపూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు.నాయకులు మేకల నాగరాజు, హన్మంతునాయక్, నర్సింహ్మారావు, రహీంపాష, తదితరులున్నారు.
కల్వకుర్తి టౌన్: పట్టణంలో భారత్ జోడో సమ్మేళన సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రాహుల్ గాధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

అచ్చంపేట రూరల్: దళితబంధు పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల నుంచి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వాటాలు తీసుకుంటునట్లు కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని దళితబంధు లబ్ధిదారులు, బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. దళితుల అభివృద్ధిని ఓర్వలేకనే ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళితబంధు లబ్ధిదారులు వెంకటయ్య, ఆనంద్, వెంకట్‌స్వామి, వెంకటయ్య, సురేష్, శ్రీరాములు, నాగరాజు, జగన్, పరమేష్, కరుణాకర్, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్, శ్యామ్, సాయి, రాము, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దాయాదుల నుంచి రక్షణ కల్పించండి

బల్మూర్: అక్రమంగా భూమి కబ్జా చేయడమే కాకుండా తన భర్తపై అకారణంగా దాడి చేసిన దాయాదుల నుంచి రక్షణ కల్పించాలని బాధితురాలు మాదంశెట్టి బీసమ్మ విలేకరుల ముందు కన్నీటిపర్యతం అయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలోని కొండారెడ్డిపల్లి శివారులో సర్వే నెంబర్ 303లో పెద్దల నుంచి సంక్రమించిన 1.20 ఎకర భూమి ఉందని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన నిరంజన్, శ్రీను, అంజిలు స్థానిక ప్రజాప్రతినిధి భర్త ప్రోద్బలంతో అక్రమంగా తమ భూమిలో హద్దులు ధ్వంసం చేశారని ఆరోపించారు. దాయాదుల వేధింపులు భరించలేక గ్రామాన్ని విడిచిపెట్టామని ఈ విషయమై ఎస్పీకి ఫిర్యాదు చేశామని వాపోయారు. దాయాదుల నుంచి ప్రాణహాని ఉందని పోలీసులు రక్షణ కల్పించాలని విన్నవించారు.